

# వైయస్ఆర్ పెన్షన్ కానుక

**ప్రియమైన అవ్వా, తాతలకు**

మీకు, మీ కుటుంబంలో ప్రతి ఒక్కరికీ... నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ రోజు, **2024 జనవరి 1** నుంచి... ఇచ్చిన మాట ప్రకారం... ఇక మీ చేతికి అందించే పెన్షన్ **రూ.3000** అవుతోంది.

నా సుదీర్ఘ ప్రజా సంకల్ప పాదయాత్రలో నోరు తెరిచి అడగలేని ఎంతో మంది అవ్వాతాతలను, దురదృష్టవశాత్తూ భర్తలను కోల్పోయి జీవితాల్ని భారంగా నెట్టుకొస్తున్న వితంతువులను .. కష్టాలు, కన్నీరు తుడిచేవారు లేక దుఃఖంలో ఉన్న దివ్యాంగుల కన్నీటి వ్యథలను స్వయంగా నేను చూశాను. మీ మనవడిగా, మీ బిడ్డగా, మీ సోదరుడిగా ఆ మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో చెప్పింది చెప్పినట్టుగా తు.చ. తప్పక పెన్షన్లను పెంచుకుంటూ మీ అందరి ఆశీర్వాదంతో, దేవుడి దయతో అందించినందుకు సంతోషిస్తున్నాను. ఈ పెంపు పెన్షన్‌తో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని **100 శాతం** అమలు చేశానని చెప్పడానికి గర్వపడుతున్నాను.

చంద్రబాబు ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు వరకు కేవలం రూ.1000. తన ఐదేళ్ల పాలనలో ఒక్కో అవ్వాతాతల కుటుంబానికి ఇచ్చిన పింఛన్ రూ.58 వేలు. అదే మీ జగన్ తన నాలుగున్నర ఏళ్ల పాలనలో ఇచ్చిన పెన్షన్ ఏకంగా **రూ. 1.47 లక్షలు.** దివ్యాంగులకు ఇచ్చిన పెన్షన్ ఏకంగా **రూ. 1.67 లక్షలు.** రాష్ట్రంలో మనందరి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకు అర్హులైన మరో **28.35 లక్షల** మందికి కొత్తగా పెన్షన్ మంజూరు చేశాం. ప్రతినెలా పెన్షన్లు అందుకుంటున్నవారి సంఖ్య దాదాపు 66 లక్షలు అని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

గత ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్నా పెన్షన్ మంజూరు కావాలంటే నరకం. పెన్షన్ మంజూరు కోసం జన్మభూమి కమిటీలకు లంచాలు, పెన్షన్ తీసుకోవడానికి లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితులు. కానీ, ఇప్పుడు ప్రతి నెలా **1వ తేదీన..** అది ఆదివారమైనా.. మరే ఇతర సెలవు రోజైనా కూడా సూర్యోదయంతోనే మీ ఇంటి తలుపు తట్టి గుడ్ మార్నింగ్ చెపుతూ మన వాలంటీర్లు మీకు పెన్షన్ అందిస్తున్నారు. పెన్షన్‌కోసం పడిగాపులు పడి, ఎక్కడో ఉన్న కార్యాలయం చుట్టూ తిరిగిన గత ప్రభుత్వ

విధానాలకు... మనందరి ప్రభుత్వానికి ఉన్న ప్రధానమైన తేడా. మనది మనసున్న ప్రభుత్వం. మనది పేదలు, మహిళలు, రైతుల పక్షపాత ప్రభుత్వం.

దేశంలో **రూ.3000** పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏదైనా ఉందంటే అది మన రాష్ట్రమని, ప్రజలందరి మన ప్రభుత్వం మాత్రమే చేయగలుగుతోందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. దేశంలో ఎక్కువ మంది పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం కూడా మన ప్రభుత్వమే. మీ ఆశీస్సులతోనే ఇదంతా చేయగలిగాను.

మీ ఆశీస్సులు, మీ మద్దతే నా బలం. ఆ బలం వల్లే కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఈ సందర్భంలో ఇలాంటి మంచి ప్రయత్నాలను కొనసాగించగలిగాను. మీకు, మీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ మంచి జరగాలని, ఆ దేవుడు దయ మీకు ఉండాలని కోరుకుంటున్నాను.

దేవుడి దయతో, మీ అందరికి ఇంకా ఎంతో మంచి చేసే అవకాశం రావాలని మనసారా కోరుకుంటూ.. మరోసారి మీకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.






**ప్రేమతో మీ**
**(వై.యస్. జగన్ మోహన్ రెడ్డి)**
**ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్**

